# కాకితో లోకాభిరామాయణం

కె. కె. మూర్తి

మండువేసవి. ఇంట్లో మధ్యాహ్నము ఉండడము కష్టం అయిపోయింది. దగ్గరనే ఒక మామిడిచెట్టుంటే దానిక్రింద కూర్చున్నాను, పడకకుర్చీవేసుకొని. వెనుకకు చారబడి ఆరోజు కొన్న తాపీ ధర్మారావుగారి "విజయవిలాసం" చేత పట్టుకొని చదవటానికి ముందుగా పేజీలు తిరగవేస్తున్నాను.

టప్పుమని నుదురుమీద ఏదోపడింది. చేయివేస్తే తడిగా తగిలింది. మీదికిచూస్తే కాకి. నిర్లక్ష్యంగా రెక్కలు విదలించుకొంటూ, ముక్కును కొమ్మకు పెద్దపనిలాగున రాసుకొంటూ కూర్చుంది. క్రిందను మనిషిఉన్నాడన్న లక్ష్యము కొంచెమయినా లేకుండా మీదను రెట్టవేసిందని బ్రహ్మాండమయిన కోపం వచ్చింది. నేలమీదనున్న ఒక ఆకునుతీసి తుడుచుకొంటూ "పో, పో, అవతలికి" అని బెదరించాను చెయ్యూపుతూ.

"క్షమించండి, ఏమంటున్నారు" మీదినుండి వచ్చాయి ఈమాటలు! కాకమ్మ మాటాడుతుందీ! ఈవింతనుచూచి నాకోపము పటాపంచలయింది. "ఏంలేదు, ఏంలేదు" అని కంగారుపడి వూరుకున్న కాకమ్మ నా మాట విననట్లు తనపని తాను చూచుకొంటుంది.

ఈ నిర్లక్ష్యభావాన్ని చూచి నాకు తిరిగి కోపం వచ్చింది. జీవకోటిలో వెధవకాకి ఎందులో లెక్క? మానవుడో—జీవకోటిలో శ్రేష్ఠుడు. అలాంటి మానవుల్లో ఒకణ్ని నేను, ఇక్కడ కూర్చుంటే ఈ కాకికి ఏమాత్రము లక్ష్యములేదు. దీనికి కొంచెము నీతి బోధిస్తేనేగాని లాభములేదనుకున్నాను.

—గొంతుకసర్దుకొని "కాకీ, యిలా చూడు" అన్నాను. ఒక కన్నుతో నావైపు చూచి "చిత్తం" అని బుర్ర తిప్పుకుంది.

"నీవు ఎన్నాళ్ళై బ్రతికున్నావు?"

"అయిదువందల అరవై రెండేళ్ళు."

"అయిదువందల అరవై రెండేళ్ళ!" దీని తస్సాగొయ్య దీనికి చావులేదుగాబోలు అనుకున్నాను.

"మా తండ్రి వెయ్యపదిహేనేళ్ళు బ్రతికి తీగలమీద ఎక్కి కాలిపోయాడు"

"అయితే నీవుకూడ వెయ్యేళ్ళు చూస్తావన్నమాట!"

"ఓ అభ్యంతరం లేదు; మీ కుర్రాళ్లు రాళ్ళతోకొట్టి చంపకుండావుంటే—"

ఎక్కడా సున్నితం అనేది లేదు. "అయితే కాకి యిన్నివందలేళ్ళు బతికేవుగదా, యిన్నాళ్ళు ఏంపనులు చేశావ్" అని అడిగేను దీనితో దాని గర్వం అణగాలని.

"దొరికినంతమట్టుకు తిన్నాను. మా కాకుల సంతతి వృద్ధి చేశాను."

పకాలున తనివితీరా నవ్వాను.

"ఇన్నాళ్ళు బ్రతికి నీవు చేసిన పని ఇదేనా?"

"అవును ఇంతకన్న మనుష్యులుమాత్రం ఏం చేశారు?"

కాకివేసిన ప్రశ్నకు చిన్నవెటకారమయిన నవ్వు నవ్వేను. గర్వమనే మిషను గుండెలోదూరి టక, టకమని పనిచేయనారంభించింది.

"హుం, మనుష్యులు ఏం చేశారా?" ఒకసారి రెండుకళ్ళూ విప్పిచూడు. మానవుడు చేసింది ప్రకృతిని మించిపోయింది. విశాలమయిన భవనాలేమిటి, బాటలేమిటి, రైళ్ళేమిటి, వాయువిమానాలేమిటి, ట్రాములేమిటి, కారులేమిటి, స్టీమర్లేమిటి, జలంతర్గాములేమిటి, ఎలట్రిక్ దీపాలేమిటి, ఎలట్రిక్ ఫానులేమిటి, దేవాలయములేమిటి, గోపురములేమిటి, సంగీతాలేమిటి, సాహిత్యాలేమిటి, సినిమాలేమిటి, నాటకాలేమిటి, రాజ్యపాలనమేమిటి, రాజ్యనాశనములేమిటి, ఉపన్యాసములేమిటి, ఊరేగింపులేమిటి, విద్యాలయాలేమిటి, గ్రంథాలయాలేమిటి, ఆసుపత్రులేమిటి, కత్తికోతలేమిటి, ఫేషన్లుమేమిటి, ఫేసుపౌడర్ లేమిటి, నీటిలో పోవడమేమిటి, గాలిలో ఎగరడమేమిటి ఇక చెప్పబోతూవుంటే కాకి భరించలేక కావుమంది.

"కొంచెం ఆగండి, చాలా అలసిపోయారు. మానవులంటే ఇంతగొప్పవారని నాకు తెలియదు. ఏమిటో మీరుచేసేవన్నీ అన్యత చర్యలే! మూర్ఖులం మాకేం తెలుస్తుంది!....

చూడండి మొన్న ఒకదగ్గర చాలమంది పోగయ్యారు. కోళ్ళను పట్టుకొని. అక్కడ ఆకోళ్ళపీకల్ని పాపం; కోసిపారేశారు. నేలన్తంతా రక్తంతో పారింది. ఏమిటో ఆవింత"

"అది అమ్మవారిగుడి. ఆ అమ్మవారికి కోళ్ళను బలివేశారు"

"అమ్మవారంటె?"

"అమ్మవారంటే, ఒకదేవత—శక్తి—ఆశక్తిని మేం పూజిస్తాం. ఈ కోళ్ళను బలివేస్తేగాని అమ్మవారికి ఉత్సాహం కలగదు. అదీకాక, మాయింట్లో ఎవరికయినా చచ్చిపోయేటంత జబ్బు చేసిందనుకో, అమ్మవారికి మొక్కేముఅంటే జబ్బు వారం రోజుల్లో బాగయిపోయి అబ్బాయిగాని, అమ్మాయిగాని కులాసాగా తిరుగుతారు. అప్పుడు మేము ఒకగొఱ్ఱెపోతునే బలివేస్తాము."

"అయితే అమ్మవారు ఆ గుడిలోపల ఉంటుందా?"

"ఔను"

# మహాశంఖం

ఈ యెడారుల కాపు
రా లెట్టులోయీ ?
ఓ ప్రభూ,

ఈ నిశీధిని పయన
మేయాశనోయీ ?
ఏ యెత్తుకొమ్మనో
యెక్కి యొడలేమరచి ,
కన్ను లురిమెడి నిప్పు
కణములగుండాన,
నేల బ్రాకెడి యభా
గ్యులద్రోసి , వారి జీ
వ రసాల నింకించు
కొఱవి దయ్యాల రం
గస్థలాలై , వల్ల
కాళ్లై, భీతి పుట్టించు....
ఈ ఎడారుల కాపు
రా లెట్టులోయీ?....
ఓ ప్రభూ...

ఈ శోణిత ముహూర్త
మీ దారుణ తమస్సు
లోసరిలి నంతనే
భాసమాన ప్రభల
వరియించు యమృత జీ
వైక్యమ్మునేమరి,
ప్రకృతి స్తనస ధా
రణ మెల్లరికి నుండ,
తోడివారల బ్రతుకు
జాడలే శంకించి,
పదునైన బాకు సం
పాద నమ్మగుకూడు
సాకి, సోదర మరణ

రాంగోపాల్

శయ్యా తలాల నా
ట్యాలాడు గుంపుతో....
ఈ యెడారుల కాపు
రా లెట్టులోయీ ?....
ఓ ప్రభూ !....

అడుగడ్గునకు లేత
యరికాళ్ళ, కొంగ్రొత్త
విరిమళ్ళ, హృదయ ర
క్తాలూడ్చి పీల్చు పా
షాణాల కరగింప,
ప్రేమచంద్రికల యా
వేశమ్ములే లేని....
ఈ యెడారుల కాపు
రా లెట్టులోయీ ?
ఓ ప్రభూ,

ఈ నిశీధిని పయన
మేయాశనోయీ ?

---

"ఈమధ్య నన్ను ఒకకాకి వెంటతరుముతే అగుళ్ళోకి వెళ్ళి దాగున్నాను. నాకు ఎవరూ కనబడలేదు ఒక రాతిబొమ్మతప్ప, దాని నెత్తిమీద ఎక్కి దానికళ్లు పూడబొడిచాను."

"అది అమ్మవారు విగ్రహం, అమ్మవారు దానిలోపల ఉంటుంది లే, నీకు తెలియదు"

"అమ్మవారికి, కోళ్ళు, గొఱ్ఱెలుకావాలి కాబోలు మరేమీ తినరూ మేంతిన్నట్టు, కాయలూ పళ్ళూ తినకూడదూ ?"

"ఏడిసినట్టేఉంది నీతెలివి ! అమ్మవారికి ఏది ప్రీతికరంగా ఉంటే అదిపెట్టాలి. కోళ్ళమీద అమ్మవారికి చాలప్రీతి"

"ప్రీతని ఎప్పుడయినా చెప్పిందా ?"

"చెప్పాలేమిటి, జ్ఞానముండి గ్రహించాలగాని! ఒక్కొక్కప్పుడు మనుష్యులమీదపూని చెప్తుందికూడాను" ముద్దాయివయిపు జడ్జి చూచినట్టు, కాకి నావయిపుచూచి బుఱ్ఱవూపింది.

"కోళ్ళ ప్రాణాలుతీసి తమ కడుపు నింపుకోడానికి మనుష్యులుచేసిన వుపాయంలాగుంది చూస్తే"

"ఉపాయమేమిటి తాతముత్తాతలనుండి వస్తూవుంది యీ యాచారం."

"మీ తాతలలాంటి తెలివయినవాళ్ళే" అన్నమాట మీరూనూ , సెలవు; తరువాత కలుసుకొంటాను" అని కావు, కావు, మంటో కాకి ఎగిరిపోయింది.

నాచేతిలోఉన్న పుస్తకం జారి క్రిందపడింది,